# హజ్ గైడ్ లైన్స్-2018

1) **భారత పౌరసత్వం:** భారత పౌరసత్వం కల్గిన ముస్లింలు మాత్రమే హజ్ కమిటీ ద్వారా దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. హజ్ చేయాలంటే వారు తప్పనిసరిగా ఇండియన్ పాస్ పోర్ట్ కలిగి వుండాలి.

2) **ఒకే సారి అవకాశం:** హజ్ కమిటీ ద్వారా ఒకే సారి హజ్ చేయడానికి మాత్రమే అవకాశం వుంది. ప్రతి ముస్లిం హజ్ యాత్రకు దరఖాస్తు చేయవచ్చు. కానీ పాస్ పోర్ట్ తప్పని సరి. సెంట్రల్ హజ్ కమిటీ నిర్ణయించిన 300 రూపాయల ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి. ఆ డబ్బు వాపస్ రాదు.

3) **కవర్‌లో సభ్యులు:** ఒక కవర్‌లో నలుగురు ఫ్యామిలీ సభ్యులు, లేదా బంధువులు వుంటారు. కవర్ హెడ్ అందరి తరపున బాధ్యత తీసుకోవాల్సి వుంటుంది. రెండేళ్ళ లోపు ఇద్దరు చిన్న పిల్లలు కూడా ఒక కవర్‌లో వుండవచ్చు. ఒక కవర్‌లో ఒకరు లేదా నలుగురు వరకు వుండవచ్చు. కవర్ నెంబర్ ఐ హెచ్ పి ఎం ఎస్ సాఫ్ట్ వేర్ ద్వారా జనరేట్ అవుతుంది. హజ్ యాత్రికులు తమ కవర్ నెంబర్ గుర్తు పెట్టుకోవాలి. అన్నీ లావా దేవీలు కవర్ నెంబర్ ద్వారానే జరుగుతాయి. కవర్ నెంబర్ ద్వారానే డ్రా కూడా తీస్తారు.

4) **పాస్ పోర్ట్:** మిషన్ రీడబుల్, ఇంటర్నేషనల్ పాస్ పోర్ట్ వుండాలి. పాస్ పోర్ట్ వ్యాలిడిటీ ఫిబ్రవరి 14, 2019 వరకు ఉండాలి. ఒక్క రోజు తక్కువ వున్నా అనుమతించరు. హజ్ యాత్రకు వెళ్ళాలనుకునే వారు వెంటనే రెన్యూవల్ చేసుకోవాలి.

5) **పాస్‌పోర్ట్ సబ్‌మిషన్:** జనరల్ క్యాటగిరి వాళ్ళు పాస్ పోర్ట్ జిరాక్స్‌తో దరఖాస్తు చేయాలి. హజ్ యాత్రికుల కవర్ నెంబర్ డ్రాలో సెలెక్ట్ అయితే, ఆ కవర్‌లో వున్న హజ్ యాత్రికులంతా ఒరిజనల్ పాస్ పోర్ట్ వెనుక పాస్ పోర్ట్ సైజ్ ఫొటో సెల్లో టేప్‌తో అతికించి డిశంబర్ 7, 2017 లోపు స్టేట్ హజ్ కమిటీకి జమచేయాలి. నిర్ణీత తేదీ లోపు పాస్ పోర్ట్ జమ చేయకపోతే సెలక్షన్ రద్దు అవుతుంది. ఎన్ ఆర్ ఐ, తరచూ విదేశీ ప్రయాణం చేసే వారు, ఉమ్రాకు వెళ్ళే వారు రాత పూర్వకంగా హజ్ కమిటీకి విజ్ఞప్తి చేసి కొంత గడవు పొందవచ్చు. ఒరిజనల్ పాస్ పోర్ట్ ఇస్తే మళ్ళీ తిరిగి తీసుకోవడం కుదరదు. హజ్‌కు వెళ్ళే రోజు హజ్ యాత్రికుడికి పాస్ పోర్ట్, బోర్డింగ్ పాస్‌తో పాటు ఇస్తారు.

6) **రిజర్వ్ క్యాటగిరి:** సీనియర్ సిటిజన్ (రిజర్వ్ క్యాటగిరి) దరఖాస్తూ చేసే దినానికి అనగా 14-11-2017 నాటికీ 70 సంవత్సరాలు నిండిన వారే రిజర్వ్ -క్యాటగిరి కిందికి వస్తారు. 15-11-1947 కంటే ముందు జన్మించినవారై వుండాలి. (70 ఏళ్ళు పై బడిన వారు ప్రైవేట్‌గా కానీ, లేదా హజ్ కమిటీ ద్వారా కానీ హజ్ చేసి వుంటే రిజర్వ్ క్యాటగిరి కిందికి రారు.) 70 ఏళ్ళు పై బడిన హాజీ యాత్ర రద్దు చేసుకుంటే కంపెనీయన్ కూడా తన యాత్ర రద్దు చేసుకోవాల్సి వుంటుంది. 70 ఏళ్ళు పైబడిన భార్యాభర్తలతో పాటు ఒకరు కంపెనీయన్‌గా (తోడుగా) మొత్తం ముగ్గురు ఒక కవర్‌లో వుండవచ్చు. దరఖాస్తుతో పాటే పాస్ పోర్ట్ సబ్ మిట్ చేయాలి.

7) **మహిళా హజ్:** మెహరం లేకుండా 45 ఏళ్ళ లోపు మహిళా హజ్ యాత్ర చేయడం సాధ్యం కాదు. 45 ఏళ్ళు పైబడిన మహిళ ఒంటరిగా వుంటే మెహరం తప్పనిసరి. గర్భిణీలు హజ్ యాత్రకు దరఖాస్తు చేసుకోరాదు. ఒక వేళ ఎవరైనా ఆరు నెలల గర్భిణి హజ్ యాత్రకు బయలుదేరితే ఎయిర్ పోర్ట్ నుంచి ఇమిగ్రేషన్ అధికారులు వెనక్కి పంపిస్తారు. విమాన ప్రయాణానికి కూడా అడ్వాన్స్ స్టేజీలో వున్న గర్భిణీకి అనుమతి ఇవ్వరు.

8) **రిపీటర్:** ఒక సారి హజ్ యాత్ర చేసిన వారిని రిపీటర్ అంటారు. అయితే రిపీటర్ మళ్ళీ హజ్ యాత్ర చేయాలంటే మెహరంగా వెళ్ళ వచ్చు. 70 ఏళ్ళ వృద్ధులతో పాటు కంపెనీయన్‌గా వెళ్ళ వచ్చు. అయితే సబ్సిడీ లేని టికెట్ తీసుకోవాల్సి వుంటుంది. రిపీటర్ ఫుల్ విమానం టికెట్ కొనాల్సి వుంటోంది. రిపీటర్ తప్పని సరిగా నిర్ణిత డిక్లరేషన్ ఫాం భర్తీ చేయాలి.

9) **డిక్లరేషన్:** ప్రతి హజ్ యాత్రికుడు డిక్లరేషన్ ఇవ్వాలి. 1) 70 ఏళ్ళు పై బడిన వారు, 2) జనరల్ క్యాటగిరిలో వెళ్ళే వారు, 3) హజ్ యాత్రకు రెండవ సారి వెళ్తున్న వారు (70 ఏళ్లు పై బడిన వారికి కంపెనీయన్‌గా, మహిళలకు మెహరంగా వెళ్తున్నట్లు ప్రకటించాలి). 70 ఏళ్ళు పైబడిన వారు ఒక్కరే వెళ్ళలేరు. వారితో కంపెనీయన్ తప్పనిసరి. ఒక వేళ అనివార్యకారణాల వలన వెళ్ళ లేక పోతే వేరే వారిని కంపెనీయన్‌గా తీసుకొని వెళ్ళవచ్చు.

10) **నామిని:** ప్రతి హజ్ యాత్రికుడు నామినిగా తమతో హజ్ యాత్రలో లేని వారు, ఇంటి వద్ద వున్న కుటుంబసభ్యుల పేరు దరఖాస్తులో రాయాలి.

11) **ఫొటోలు:** ఫొటో సైజ్ 3.5 × 3.5 వుండాలి. ఫొటోలో ముఖం 70 శాతం కనిపించాలి. పాత ఫొటో కాకుండా మళ్ళీ తాజాగా కలర్ ఫొటో బ్యాక్ గ్రౌండ్ వైట్ వుండేలా ఫొటో దిగాలి. తలపై తెల్ల టోపీ పెట్టుకుంటే వైట్ బ్యాక్ గ్రౌండ్‌లో కనిపించదు కాబట్టి టోపి కలర్‌ఫుల్ వుండాలి. మహిళల చెవులు ఫొటోలో కనిపించాలి. రెండు ఫొటోలు దరఖాస్తుతో ఇవ్వాలి. హజ్ యాత్రకు సంబంధించి రకరకాల ఫొటోలు కాకుండా ఒకే సారి దిగిన ఫొటోలను మాత్రమే ఉపయోగించాలి.

12) **బ్యాంక్ ఖాతా:** ప్రతి హజ్ యాత్రికుడు దరఖాస్తులో కవర్ హెడ్ బ్యాంక్ ఖాతా నెంబర్ ఇవ్వాలి.

13) **క్యాటగిరి ఎంపిక:** గ్రీన్, లేదా అజీజియా ఏ క్యాటగిరిలో హజ్ యాత్రికుడు వుండాలనుకుంటున్నాడో జాగ్రత్తగా సెలెక్ట్ చేసుకోవాలి. ఎందుకంటే ఒక సారి క్యాటగిరి సెలెక్ట్ చేసుకున్న తరువాత మార్చుకోవడం సాధ్యం కాదు. గ్రీన్ 1000 మీటర్‌ల పరిధిలో వుంటుంది. అజీజియా 8 నుంచి 10 కిలో మీటర్ల దూరం వుంటుంది. ఎసి ఫ్రీ బస్‌లు అజీజియా నుంచి హరంషరీఫ్ వరకు తిరుగుతూనే వుంటాయి. గ్రీన్ క్యాటగిరిలో వండుకోవడానికి అవకాశం లేదు. కాబట్టి హజ్ యాత్రికుడు సమీపంలో వున్న హోటల్స్‌లో తినాల్సి వుంటుంది. అజీజియాలో అయితే వండుకొని తినవచ్చు.

14) **గ్రీన్ క్యాటగిరి:** గ్రీన్ క్యాటగిరిలో వండుకోవడానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించరాదని సౌదీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గ్రీన్‌లో కూకింగ్ నిషేధించారు.

15) **పిల్లలకు ఫుల్ టికెట్:** రెండేళ్ళ లోపు పిల్లలకు సీటు వుండదు. టికెట్‌లో 10 శాతం చెల్లించాల్సి వుంటుంది. ఇన్‌ఫ్యాంట్ అంటే రెండు సంవత్సరాలలోపు వయస్సు పిల్లలు. రెండేళ్ళలోపు చిన్నారుల వయస్సు సెప్టెంబర్ 30, 2018 కట్ ఆఫ్ డేట్‌తో సరి చూసుకోవాలి. రెండేళ్ళు దాటిన పిల్లలకు ఫుల్ టికెట్.

16) **వసతి సదుపాయం:** మక్కాలో గ్రీన్, అజీజియా, మదీనాలో వసతి సదుపాయం మొత్తం కౌన్సిలేట్ జనరల్ చూసుకుంటారు. రూం కెపాసిటీని బట్టి 20 మంది వరకు వుంటారు. అందరూ షేరింగ్‌లో వుండాల్సిందే. 30 మందికి ఒక కిచెన్, రెండు సిలిండర్‌లు, 12 మందికి ఒక టాయెలెట్ వసతి సదుపాయం వుంటుంది.

17) **ఖుర్బానీ:** హజ్ యాత్రికుల ఖుర్బానీ నిర్వహించడానికి ఇస్లామిక్ డవలప్ మెంట్ బ్యాంక్ సౌదీ ప్రభుత్వంచే గుర్తించబడిన ఏకైక సంస్థ. అదాయి కూపన్‌ను ఐడిబి ఒక కవర్‌లోని అందరూ యాత్రికులకు కలిపి ఏర్పాటు చేస్తోంది. హజ్ దరఖాస్తులో ఐడిబి ఖుర్బానీ కూపన్ తీసుకుంటామని నిర్ణయించుకున్న తరువాత మళ్ళీ రద్దు చేసుకోవడానికి వీలు వుండదు. పద్ధతి ప్రకారం ఐడిబిఐ టోకెన్ తీసుకోవాలి. అయితే కొంత మంది ఖుర్బానీ డబ్బు మాయ మాటలు చెప్పి దోచుకుంటారు. ఎవడైనా ఖర్బానీ చేయడానికి నేను ఏర్పాట్లు చేస్తాను. డబ్బులు ఇవ్వండి టోకెన్ ఇస్తానంటే అలాంటి మోసగాళ్ళతో జాగ్రత్తగా వుండటమే కాదు, వారికి సంబంధించిన సమాచారం మౌల్లింకు అందజేయండి. అలాంటి చీడ పురుగుల్ని సౌదీ ప్రభుత్వం అరెస్టు చేసి జైల్లో పెడుతుంది. హజ్‌లో ఖుర్బానీ వాజిబ్. మీరే దానికి బాధ్యత వహించాల్సి వుంటుంది.

18) **మెడికల్ టెస్ట్:** ప్రతి హజ్ యాత్రికుడు తప్పని సరిగా మెడికల్ టెస్ట్‌లు చేయించుకోవాలి. అవసరమైన మందులు డాక్టర్ చిటీతో పాటు పెట్టుకోవాలి. మానసిక రోగులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారు. కుష్టు, ఎయిడ్స్ వ్యాధిగ్రస్థులు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం లేదు.

19) **ఖురా (డ్రా):** ప్రతి సంవత్సరం ముస్లిం జనాభా ప్రాతిపదికన సెంట్రల్ హజ్ కమిటీ కోటా నిర్ణయం జరుగుతుంది. ఖురా అంటే డ్రా. సెంట్రల్ హజ్ కమిటీ ముంబాయిలో జనవరి మొదటి వారం, 2017న డ్రా తీస్తుంది. వెయిటింగ్ లిస్ట్ సీరియల్ ఆర్డర్ ప్రకారం కేటాయిస్తారు.

ముఖ్య గమనిక : డబ్బు జప్తు: **పొరపాటున కాని, తప్పుడు సమాచారంతో కాని దరఖాస్తులో అవాస్తవాలు కలిపించి భర్తీ చేయరాదు. కోర్టు నుంచి విదేశాలకు వెళ్ళడానికి అనుమతి లేనప్పుడు, తప్పుడు సమాచారం ఇచ్చినా, డిక్లరేషన్‌లో వాస్తవాలు చెప్పకపోయిన, హజ్ యాత్రికుడు చెల్లించిన డబ్బు జప్తు చేస్తారు. ముఖ్యంగా ఒక సారి హజ్ యాత్ర చేసిన వారు (రిపీటర్) ఆ సమాచారం గోప్యంగా వుంచినా, హజ్‌కు వెళ్ళే సమయంలో రిపీటర్ చెల్లించిన మొత్తం డబ్బు, అంతే కాదు అతనితో పాటు వెళ్ళే 70 ఏళ్ళు పైబడిన యాత్రికుడు, లేదా మెహరంగా వెళ్తున్నారు కాబట్టి ఆ మహిళ డబ్బులు కూడా జప్తు అయిపోతాయి. మొత్తం డబ్బు చెల్లించినంత మాత్రాన హజ్ యాత్రకు వెళ్తారని గ్యారెంటీ లేదు. కోర్టులో కూడా సవాల్ చేయడానికి అవకాశం లేదు.**

మరిన్ని వివరాలకు ఆంధ్రప్రదేశ్ స్టేట్ హజ్ కమిటీ టోల్ ఫ్రీ నెంబర్ **18004257873**కు సంప్రదించండి.

**మహమ్మద్ లియాఖత్ అలీ**
**ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, ఎపి స్టేట్ హజ్ కమిటీ**